# మాస్టర్ పీసు

చెక్కట అనసూయ రామకృష్ణారావు

ధర శక్తి ముందు సుబ్బమ్మగారి దైవభక్తి పాపం అల్లాడిపోయింది. చిన్న పాట రూపంలో పైకి తన్నుకొచ్చింది.

'కొబ్బరికాయని తెచ్చి కొట్టుకుందామంటే చెట్టెక్కె దాని ధర శ్రీరామచంద్రా!'

ఎంత కష్టం వచ్చిపడింది బామ్మా అని విచారం ప్రకటించాడు అది విన్న గోపీ.

'చాల్లేరా ఎప్పుడూ వెధవ వేళాకోళాలూ నువ్వూను' అని బుస్సుమంది బామ్మ.

'కోప్పడకే బామ్మా! ఏదో ఇబ్బందిలో ఉన్నావ్‌కదా, నాకు తోచిన సలహా చెప్పి నీకు సాయపడదా మనుకుంటూంటే...'

'ఏమిట్రా నువ్వు చేసే బోడి సాయం?'

'అలా అడిగావ్ బాగుంది. కొట్టుకోవాలని కోరికే ఉండాలిగాని భక్తితో ఏదైనా కొట్టుకోవచ్చుసుకదా అని...'

'అంటే నీ ఉద్దేశం.'

'మరేంలేదు. మనసేకదా ప్రధానమని... మనకు లభించిన దాన్నే భగవదర్పితం చేసుకోవచ్చు ననుకుంటానూ...'

'అయితే'

'పెరట్లో బాదం కాయలు రాలినట్టున్నాయ్, వెళ్లి తెస్తాను. ఈ రోజుకి అవి కొట్టుకుని పూజ కానిచ్చేస్తే?'

మనవడి అపహాస్యం చూసి ఈసారి సుబ్బమ్మ తోకతొక్కిన తాచులా లేచింది.

'ఏంరా, ఏమిటి కూస్తున్నావ్? అంతా నీకు నవ్వులాటగా ఉన్నట్టుందే, కళ్లు పోతాయ్ సుమా!'

'అంతగా శపిస్తే ఎలా బామ్మా! నువ్వేదో ఇబ్బందిలో ఉన్నావని చిన్న ఉపాయం చెప్పాను. దానికే అలా ఒంటికాలిమీద లేస్తే ఎలా? పోనీ ఇంకోమాట చెప్పనా? పెరటిదాకా వెళ్లి బాదంకాయల్ని ఏరి తెచ్చుకునే పనేంలేదులే. నిన్న నేను తెచ్చుకున్న వేరు శెనక్కాయల్లో ఒకటో రెండో మిగిలినట్టున్నాయి. అన్నట్టు నీకు నిప్పు కడిగే ఆచారం కదా, శుభ్రంగా కడిగి తెస్తాను. ఫలం, పుష్పం, తోయం అన్నారు. అపద్ధర్మంగా ఈ ఒక్కరోజూ కొబ్బరికాయ బదులు వేరుశెనక్కాయ కొట్టుకోరాదా, పుట్టెడు పుణ్యం మూటకట్టుకోరాదా!'

'ఇంకా నయం, ఆ ఆదిదేవుడికి అక్రూట్‌కాయ అర్పించుకోమన్నావ్ కాదు. ఇంతకీ కొబ్బరికాయ కొట్టుకోవడంలోని అంతరార్థం నీలాంటి నాస్తిక సన్నాసికి తెలిసి చస్తేగా?'

'బామ్మ బామ్మా! అదేవిటో నాకు చెప్పవ్?' అని బతిమాలాడు గోపీ' వీలైనంత అమాయకపు పోజుపెట్టి.

ఎవరైనా ఏదైనా అడగ భయం, బామ్మ ఎన్‌సైక్లోపీడియా అయిపోతుంది.

'శివుడికి ఎన్ని కళ్లురా, గోపీ?'


'మూడూ. ఏం?'

'కొబ్బరికాయకి కూడా మూడుకన్నా లుంటాయి. ఈసారి సరిగ్గా చూడు. అంటే? ఈ నారికేళం ఆ ఆది దైవం బాహ్యస్వరూప మన్న మాట. మన మిచ్చేదేమిటి, ఆయన్ది ఆయనకే ముట్టచెబుతున్నాం. సరేనా?'

'ఇందులో ఇంతటి అంతస్సూత్రం ఉందా? న్యూటన్స్ థర్డ్ లా చదువుకున్నాంగాని ఈ థీరీ ఇంతటిదని ఇదివర కెరగం సుమీ! అయితే బామ్మా నా కో చిన్న సందేహం. అడిగితే ఏం అనుకోవుగా?

'అడగరా అనుమాన పక్షీ!'

'కొన్ని చోట్ల ఇంద్ర పూజ కూడా చేస్తారని విన్నాను, నిజమేనా?'



'దేవత లందరికీ ఆయన రాజు, చెయ్యారా మరి? ఏదో పెద్ద చదువుకున్నామని విర్రవీగుతారు, ఆ మాత్రం తెలీదా?'

'మూడు కళ్ల శివుడికి కొబ్బరికాయ కొట్టడం సబుబే. వెయ్యి కళ్ల ఇంద్రుడికి ఏ కాయకొట్టుకుని పూజ చెయ్యాలిట!'

'ఇలాంటి చొప్పదంటు ప్రశ్న వేసిన నీలాంటి వాణ్ణి చాచి లెంపకాయ కొట్టాలి, నీలాంటి మనవ డున్నందుకు నా నెత్తి కొట్టుకోవాలి. ఇక్కణ్ణుంచి పోతావా, పోవా!'

అంటూ వెంట బెట్టినా గోపీ బామ్మ నుంచి పూర్తిగా తప్పుకోలేదు. ఇంతలో ఆవిణ్ణి రక్షించడానికా అన్నట్టు ఎదురింటి సీతామహాలక్ష్మి ఒకానొక నిజసందేహంతో అక్కడి కొచ్చింది.

'గొప్ప ధర్మ సంకటం ఒకటొచ్చి పడింది పిన్నీ' అనుకుంటూ.

'రామ్మా సీతా రా... అలా దిగులుపడిపోకూడదు. దేనికైనా నివారణోపాయాలంటూ ఉంటాయి. సొంత మనవడైన మా గోపీ గాడికైతే నన్ను ఆటపట్టించాల ఉంటుంది గాని, నీకింకా నా మీద ఎంతటి భక్తి శ్రద్ధ తల్లీ!'

'మరేం లేదు. చిన్న డౌటు. కొబ్బరికాయకి కొంచెమై పీచు లేకపోతే దేవుడి కది కొట్టకూడదుటకదూ పిన్నీ'

'ఇంకా అడిగావా! కొబ్బరికాయ యొక్క ఆ బా పునిస్త్రీకి నుదుటి తిలకంతో సమానం కాదుటే! మరిదిగారి చిన్నబ్బాయి, వట్టి హేతువాది, నీకు తెలుసు మొన్న ఏమైతే అయిందని పూర్తిగా పీచుతొలగించి కొబ్బరికాయ కొట్టబోయాట్ట. అంతే! ఆ చేతులు గడ ఒణకనూ, ఆ మనిషి గిరగిర తిరిగి పడిపోనూ! వె జ్వరం వచ్చిన ఆ కుర్ర ఘటం మరి లేవలేదుట! ఆ నా రుషులు ప్రజాక్షేమం కోరి ఏర్పరిచిన విధులు కాదన్నా మన మెవరమే తల్లీ!

'చూశావా పిన్నీ! ఆ మాట చెబితే మీ అల్లుడు విన అది మా ఇంటి కొబ్బరి చెట్టు తొలికాపు. దేవుడి అర్పిస్తానని మొక్కుకున్నాను. తీరా చూస్తే మీ అల్లు గారు బొండాం ఒలవడం కాదుగాని బోడి చేసి పారేశార నాకు కాళ్లు చేతులూ ఆడక ఇలా పరిగెత్తుకొచ్చా పిన్నీ!'

'బాధపడకే సీతా! చికాకులు వచ్చినప్పుడే మన చిక్కబట్టుకోవాలి. ఇలాగే మా ఇంట్లోనూ ఓసారి పీక తెగిపోయే సమస్య వచ్చిపడింది'.

మా అత్తగా రెంతో మేధావీ, ధైర్యశాలీనూ. చెకు చెదర్లేదనుకో'

'ఇంతకీ వచ్చిపడని ముప్పు ఏమిటి బామ్మా?'అ గోపీ అడిగాడు.

'నీకేం చెప్పడం లేదు పో... ఇటురా సీతా... నీలాంటి వినయం ఉన్న వాళ్లకే చెబితేనే ఇహమూ పరమూను. మరుచటి రోజు కార్తీక సోమవారం. ఓ అరడజ కొబ్బరిబొండాలు దింపించారు మా అత్తగారు. ఒలవమ పాలేరుకి అప్ప చెప్పి పనుంటే లోపలికి వెళ్లారు. తీర వచ్చే సరికి ఆ వెధవ అన్నింటికీ పూర్తి క్షౌరం చే పారేశాడు. ఒక్కదానికీ పట్టుకోడానికి పీచు అనేది లేదు జరిగిన ఘోరానికి మరొకరయితే ఏ హార్టు ఎటాక్ తెచ్చుకుని ఉందురు. మా అత్తగారిది ఎంత నిబ్బరమని!'

'ఏం చేశా రేం చేశారు?'అంటూ సీతా, గో ఏకకంఠంతో అడిగారు.

'ఏం చేశారా, పెద్ద గిన్నెడు మైదా పిండి ఉడ బెట్టించారు. ఏ కాయకి ఏ ముచిక సరిపోతుంద ఏర్పాటుగా పెట్టుకున్నారు. ఒకటీ ఒకటీ జాగ్రత్తగ అంటించుకుని ఆరబెట్టుకున్నారు. దైవకార్యం మరీ, ఓ గంట కష్టపడితేనేం, మర్నాడు పబ్బం గడుపుకున్నారు!

'ఏ ఫెవికాల్ ఎడ్వర్‌టైజ్‌మెంట్‌లోనో ఇమిడిపోయే స్టోరీ సుమా!' అనుకున్నాడు గోపీ.

'ఇంతకీ చెప్పేదేమిటంటే నువ్వూ అలాగే చెయ్యమ్మా సీతా! కష్టాలు వచ్చాయని చతికిలపడిపోతామా!'

గోపీ చప్పట్లుకొడుతూ అన్నాడు 'సెబాష్ బామ్మా... అన్నాడు భర్తృహరి ఏమన్నాడు- 'ఆపదలందు ధైర్యమును' అని కదా! ఆ నీతి నీలాంటి వాళ్ల గురించే అయి ఉంటుంది! నీతుల్లో ఇది మాస్టర్ పీసు సుమా!'